జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

ఆది వారం 27.03.22 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : పృథ్విరాజు. జి | సంపుటి - 01, సంచిక-34 | పేజీలు - 4 | వెల రూ. 5

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak



ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ - 1064 -104

Anti-Corruption Bureau, Telangana State
అవినీతి నిరోధక శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యాలయం
రోడ్ నెంబర్ 12, బంజారా హిల్స్, హైదరాబాద్ - 500 034
ఫోన్ నెంబర్ : 040-23251555, 9440446126
ఈ-మెయిల్ : dg_acb@telangana.gov.in

# అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు

## దళిత జర్నలిస్టులకు దళిత బంధు

- శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమంలో మంత్రి వెల్లడి
- తెలంగాణ మీడియా అకాడమీ, షెడ్యూల్డు కులాల సహకార అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో దళిత జర్నలిస్టులకు రెండురోజుల శిక్షణ తరగతులు







**హైదరాబాద్, మార్చి 26 (అక్షర వెలుగు):** రాష్ట్రం ప్రభుత్వం ఒక వినూత్న సంక్షేమ పథకం దళిత బంధు ద్వారా తెలంగాణలోని 17 లక్షల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించి సమాజంలో గౌరవంగా జీవనం చేసేవిధంగా కృషి చేస్తున్నది. విడతల వారిగా ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ, షెడ్యూల్డు కులాల సహకార అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర దళిత జర్నలిస్టుల శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత రక్షణ నిధికి రూ. 3,400 కోట్లు కెటాయించిదని, అర్హులైన జర్నలిస్టులకు దళితబంధు, డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేసేందుకు కృషి చేస్తామని మంత్రి అన్నారు. సభాధ్యక్షత వహించిన మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ 1996 దళిత నాయకుడు కాన్షీరాంను ఇంటర్వ్యూ చేయడానికి ఎవరైనా దళిత జర్నలిస్టులేడని అన్నారు. శిక్షణ తరగతులకు తెలంగాణాలోని 1500 మందికి పైగా దళిత జర్నలిస్టులు వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని, ఇదొక చారిత్రాత్మకమైన రోజు అని అల్లం నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బాల్క సుమన్ మాట్లాడుతూ 30 సంవత్సరాల వయసులోనే ఎం.పి అయి పార్లమెంట్‌లో తెలంగాణా సమస్యలు తెలిపే అవకాశం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించారని అన్నారు. పార్లమెంటరీ పంచాయితీ రాజ్ స్టాండింగ్ కమీటీ మెంబర్‌గా దేశంలో 20 రాష్ట్రాలు తిరిగే అవకాశం కలిగిందని, దక్షణాదిలో తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో తప్ప మరెక్కడా దళిత జర్నలిస్టులు తారాసపడలేదని అన్నారు. దళిత జర్నలిస్టులకు ఇలా ప్రత్యేకంగా శిక్షణ తరగతులు పెట్టడం ఒక చరిత్ర అని ఈ సందర్భంగా అన్నారు. ప్రజా వాగ్గేయకారుడు గోరటి వెంకన్న మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ల కోసం పోరాడాలని అన్నారు. ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మాట్లాడుతూ దళిత బంధు పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. జర్నలిస్టులకు రాయితీలు ఇచ్చి పత్రికలు పెట్టే అవకాశం కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కాదరి కిషోర్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టులు అంతా కలిసి నిఖాసైన జర్నలిజం వైపు అడుగులేయాలని అన్నారు. షెడ్యూల్డు కులాల అభివృద్ధి సంస్థ చైర్మన్ బండ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి దళిత బిడ్డకు దశలవారికి దళిత బంధు అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు కాలె యాదయ్య, దుర్గం చిన్నయ్య, టియుడబ్ల్యుజే ప్రదాన కార్యదర్శి మారుతి సాగర్, సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు నాగయ్య కాంబ్లె, అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం దళిత రక్షణ నిధికి రూ. 3,400 కోట్లు కెటాయించింది, అర్హులైన జర్నలిస్టులకు దళిత బంధు ఇస్తాం, నియోజకవర్గ శాసన సభ్యులతో సంప్రదించి ఆయా నియోజకవర్గాల జర్నలిస్టులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను కెటాయించేందుకు కృషిచేస్తాం. మీడియా అకాడమీ ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోని, తమ ప్రభతిభను మెరుగు పర్చుకోవాలి


– మంత్రి కొప్పుల ఈశ్వర్

*1996 దళిత నాయకుడు కాన్షీరాంను ఇంటర్వ్యూ చేయడానికి ఎవరైనా దళిత జర్నలిస్టు ఉన్నారా అని అడిగితే, డిల్లీలో ఉన్న 700 జర్నలిస్టులలో ఒక్కరూ కూడా దళిత జర్నలిస్టులేదు. ఖమ్మం జిల్లా సారపాక గ్రామంలో నాగరాజు ఏషియన్ జర్నలిజం స్కూల్లో చదువుకొని న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో చేరిన మొదటి దళిత జర్నలిస్టు అతడే. 75 సంవత్సరాల స్వతంత్ర్య భారతంలో ఇప్పటి వరకు ఒక్క దళితుడు కూడా ఎడిటర్ కాలేదు. శిక్షణా తరగతులకు తెలంగాణలోని 1500ల మందికి పైగా దళిత జర్నిలిస్టులు వచ్చినందుకు చాలా ఆనందంగా ఉంది. ఇదొక చారిత్రాత్మకమైన రోజు.*

– ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ

## వరుసగా నాలుగోరోజూ పెట్రో బాదుడు

**మరో 89 పైసలు పెరిగిన పెట్రోల్**




**న్యూఢిల్లీ,** మార్చి26 **మార్చి 26 (అక్షర వెలుగు):** దేశంలో పెట్రోల్ బాదుడు కొనసాగుతోంది. లీటర్ పెట్రోల్ పై శనివారం 89 పైసలు పెంచారు. డీజిల్ మీద 86 పైసలు పెంచారు. గత ఐదు రోజుల్లో నాలుగు సార్లు చమురు ధరలు పెరగడం గమనార్హం. నాల్రోజుల్లో పెట్రో ధరలు దాదాపు 3 రూపాయల 20 పైసలు పెరిగింది. ప్రస్తుతం హైదరాబాద్ లో లీటర్ పెట్రోల్ ధర రూ.111.80 పైసలకు చేరింది. డీజిల్ ధర రూ.98.10కి చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.97.81గా, ముంబైలో రూ.112.51, కోల్‌కతాలో రూ.106.34, చెన్నైలో రూ.103.67, బెంగళూరులో రూ.103.11, జైపూర్‌లో రూ.109.73, లక్నోలో 97.67కి లభిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.110.91, డీజిల్ ధర రూ.97.24కి పెరిగాయి. వరంగల్‌లోలీటర్ పెట్రోల్ రేటు రూ.110.40, డీజిల్ ధర రూ.96.75గా ఉంది.

## ఛత్తీస్‌ఘడ్‌లో ధారుణ ఘటన

- కూతురు శవంతో పది కిలోమీటర్లు నడిచిన తండ్రి
- ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం

**రాయ్‌పూర్, మార్చి 26 (అక్షర వెలుగు):** ఓ తండ్రి తన కుమార్తె శవాన్ని భుజాలపై వేసుకుని దాదాపు పదికిలోమీటర్లు పరుగెత్తిన హృదయ విదారక ఘటన ఛత్తీస్‌ఘడ్‌లో జరిగింది. కూతరు మృతదేహాన్ని తీసుకుని వెళ్లడానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించక పోవడంతో ఆయన విధిలేక నడక చేపట్టాడు. ఛత్తీస్‌గఢ్, సుర్గుజ జిల్లాలోని అమ్‌దల గ్రామస్థుడు ఈశ్వర్ దాస్ అనుభవించిన వెతలను తెలుసుకుంటే హృదయం ద్రవిస్తుంది. ఆయన తన ఏడేళ్ళ కుమార్తె మృతదేహాన్ని 10 కిలోమీటర్ల మేరకు తన భుజాలపై మోసుకెళ్ళవలసి రావడం అత్యంత దురదృష్టకరం. ఈ సంఘటనపై దర్యాప్తునకు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సింగ్ దేవ్ ఆదేశించారు. ఈశ్వర్ దాస్ కుమార్తె సురేఖ తీవ్రమైన జ్వరంతో బాధపడుతుండటంతో ఆమెను శుక్రవారం ఉదయం లఖన్‌పూర్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్ళారు. ఆమె ఆక్సిజన్ లెవెల్స్ దాదాపు 60కి పడిపోయాయి. ఈ కేంద్రంలో పని చేస్తున్న రూరల్ మెడికల్ అసిస్టెంట్ (ఆర్ఎంఏ) డాక్టర్ వినోద్ భార్గవ్ మాట్లాడుతూ, అవసరమైన చికిత్స చేసినప్పటికీ ఆమె పరిస్థితి మెరుగుపడలేదని, మరింత క్షీణించిందని చెప్పారు. ఆమె తుదిశ్వాస విడిచిందని తెలిపారు. మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్ళేందుకు వాహనం వస్తుందని చెప్పామని, ఉదయం 9.20 గంటలకు ఆ వాహనం వచ్చిందని, అప్పటికే ఈశ్వర్ దాస్ తన కుమార్తె మృతదేహాన్ని తీసుకుని వెళ్ళిపోయారని చెప్పారు. ఈశ్వర్ దాస్ తన కుమార్తె మృతదేహాన్ని తన భుజాలపై మోసుకుంటూ సుమారు 10 కిలోమీటర్లు ప్రయాణించి, తన స్వగ్రామానికి చేరుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవడంతో ఛత్తీస్‌గఢ్ ఆరోగ్య శాఖ మంత్రి టీఎస్ సింగ్ దేవ్ దర్యాప్తుకు ఆదేశించారు. అంబికాపూర్ జిల్లా చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్‌కు దర్యాప్తు బాధ్యతలను అప్పగించారు. ఈశ్వర్ దాస్ తన కుమార్తె మృతదేహాన్ని తీసుకెళ్ళడానికి బదులు వాహనం వచ్చే వరకు వేచి చూసే విధంగా లఖన్‌పూర్‌లోని సంబంధిత వైద్యాధికారి నచ్చజెప్పి ఉండవలసిందన్నారు.

## నెక్లెస్ రోడ్డులో థ్రిల్ సిటీ థీమ్ పార్క్


**వేసవి సందర్భంగా ప్రారంభించిన మంత్రి తలసాని**




**హైదరాబాద్, మార్చి 26 (అక్షర వెలుగు):** హుస్సేన్ సాగర్ తీరాన నెక్లెస్ రోడ్ లోని థ్రిల్ సిటీ థీమ్ పార్క్ లో శుక్రవారం రాత్రి సమ్మర్ కార్నివాల్ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వేలాదిగా తరలిరావడంతో థ్రిల్ సిటీ సందడిగా మారింది. థ్రిల్ సిటీ ప్రారంభించి ఆరు నెలలు పూర్తయిన సందర్భంగా నిర్వహకులు భారీగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ కేక్ కట్ చేసిన అనంతరం థ్రిల్ సిటీ సమ్మర్ కార్నివాల్ లోగో, ఆన్‌లైన్ బుకింగ్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. అదేవిధంగా థ్రిల్‌సిటీకి వచ్చే వారికి అందజేసే లక్కీ కూపన్‌ను కూడా మంత్రి విడుదల చేశారు. ఈ నెల 25వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు సమ్మర్ కార్నీవాల్‌ను నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు మంత్రికి వివరించారు. సమ్మర్ కార్నివాల్ సందర్భంగా చిన్నారులకు రూ.699 , పెద్దలకు రూ.999 థ్రిల్‌సిటీలో లోపలి ప్రవేశంతో పాటు అన్ని రైడ్లను ఉచితంగా అనుమతించనున్నట్లు చెప్పారు. నిత్యం వివిధ రకాల పని ఒత్తిడులకు గురవుతూ మానసిక ప్రశాంతత కోరుకునే వారికి, కుటుంబ సభ్యులతో సంతోషంగా (మిగతా 2వ పేజీలో)

## బండి సంజయ్‌కు దమ్ముంటే ధాన్యం కొనేలా చేయాలి

- వడ్లు పండించమన్న సంజయ్ కొనే బాధ్యతను తీసుకోవాలి
- తెలంగాణ పట్ల కేంద్రంమంత్రి వైఖరి దారుణం:వేముల




**హైదరాబాద్, మార్చి 26 (అక్షర వెలుగు):**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు ఒంట్లో నెత్తురుంటే, మగాడైతే కేంద్రంచే ధాన్యం కొనిపించాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణ బిజెపి అధ్కయక్షుడిగా వడ్లు పండించాలని అన్న సంజయ్ తన హామీని నెరవేర్చాలన్నారు. ఇందుకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని స్పష్టం చేశారు. వడ్లు పండిస్తే కేంద్రమే కొంటుందన్న సంజయ్ వ్యాఖ్యలకు సంబంధించిన ఆడియోను ఆయన మీడియా సమావేశంలో వినిపించారు. తెలంగాణ భవన్‌లో మంత్రి ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పంజాబ్‌లో వరి ధాన్యం, గోధుమలను సేకరిస్తున్న మాదిరిగానే తెలంగాణ నుండి వానాకాలం, యాసంగి ధాన్యం సేకరించాలని కేంద్రాన్ని కోరామని తెలిపారు. కానీ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వ్యవహరించిన తీరు, తెలంగాణ ప్రజలను అవమానించిన తీరు గుండెల నిండా బాధ నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు. మీ ధాన్యం మీరే కొనండి.. మీ నూకల బియ్యాన్ని మీ ప్రజలకు మీరు అలవాటు చేయండి.. మేము పీడీఎస్ బియ్యం ఆపేస్తాం.. మీరు నూకలను పీడీఎస్ కింద ఇవ్వండని(మిగతా 2వ పేజీలో)

# విఆర్ఓ ఆశన్న మృతి బాధాకరం

పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**దోమ, మార్చి 26 (అక్షర వెలుగు):** నిన్న రాత్రి రోడ్డు ప్రమాదంలో దోమ మండల పరిధిలోని బుద్లాపూర్ గ్రామానికి చెందిన విఆర్ఓ ఆశన్న మృతి చెందగా ఈ రోజు బుద్లాపూర్ గ్రామంలోని వారి ఇంటికి వెళ్లి పార్థీవదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పిన పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

# సెర్ఫ్ విఓఏల సమస్యలు పరిష్కరించాలని కంగ్టి మండలం ఏపీఎం కు సమ్మె నోటీస్



**మార్చి 26(అక్షర వెలుగు):** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నేల జరిగే 28 29 తేదీనాడు సమ్మెను విజయవంతం చేయాలని కోరడం జరిగినది విఓఏలను సెర్ఫ్ యాప్లెగా గుర్తిచాలి సెర్ఫ్ నుండి కనీసం వేతనం 21000 ఇవ్వాలి పది లక్షల సాదర బీమా ఆరోగ్య సౌకర్యం కల్పిచాలి అర్వలేనా విఓఏ లను సీసీ ప్రమోషన్స్ చేయాలి గ్రామా సంఘం గ్రేడింగ్ సంబందం లేకుండా వ్యక్తిగత అకౌంట్ లో గౌరవం వేతనం వేయాలని ఈ ఒక్క సమ్మె నోటీస్ లో విఓఏలు అజిజ్ శ్రీపతి మారుతి రేఖా సవిత నందా తుకారాం ఎల్లయ్య రుక్మిణి సుమాదేవి రాజు గోపాల్ బాలాజీ రాములు సంతోష్ శారద ప్రకాష్ పాల్గొనడం జరిగినది

## బావులు కార్పొరేట్ చేతుల్లోకిపోతే బతుకులేదు




**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి26 (అక్షర వెలుగు):** బొగ్గుసంపదను కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెట్టేందుకు మోడిప్రభుత్వం పూనుకుంటున్నదని గనికార్మికులు తమ బతుకుకోసం బావుల అమ్మకానికి వ్యతిరేకంగా సింగరేణి కార్మికులు పోరాడాలని ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షులు సాధినేని వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మోడి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మార్చి 28,29లలో తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మణుగూరులో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు మిడిదొడ్డి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సాధినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోడి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లు కార్పొరేట్లు,పెట్టుబడి దారుల ప్రయోజనాలు కాపాడేందుకు తెచ్చారని అన్నారు. డిఫెన్స్‌తో, బిఎస్ఎన్ఎల్, స్టీల్ ప్లాంట్,ఎయిర్ లైన్స్, బ్యాంకింగ్,పోర్టులతో సహా ప్రభుత్వ రంగసంస్థలను,లాభాలలో కంపెనీలను అమ్మకానికి పెట్టడం ప్రజాద్రోహం అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కోసం కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మోడి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3 రైతు వ్యతిరేక నల్లచట్టాలను రద్దుచేయాలని 550 సంఘాల ఆధ్వర్యంలో13 నెలల పాటు పెద్దఎత్తున ఆందోళన చేసి విజయం సాధించారనితెలిపారు.రైతుపోరాటం కార్మిక పోరాటాలకుమార్గదర్శిగా తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగసంస్థల పరిరక్షణ కోసం కార్మికులను ఉద్యమంలో నడిపేందుకు కార్మిక సంఘాలన్ని ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వ ప్రజా,కార్మిక వ్యతిరేక విధానాలను పాక్షికదృష్టితో కాకుండా చూసి ఉద్యమం బలహీనపడే పాత్రను పోషించవద్దని విశాల ఐక్య కార్యాచరణతో సమరశీల ఉద్యమాలకు రూపకల్పన చేసి కార్మికులను,పరిశ్రమలను రక్షించుకుందమని అన్నారు. ఈ సమావేశంలో జిఎల్‌బికెఎస్. ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె.సీతారామయ్య,ఐఎఫ్‌టియు రాష్ట్ర కోశాధికారి ఎమ్‌డి. రాసుద్దిన్,జిఎల్‌బికెఎస్. ఐఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎస్‌డి. నాసర్ పాషా, నల్లా రమేష్,చింటూ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన పినపాక శాసనసభ్యులు



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి26 (అక్షర వెలుగు):** శని వారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ ఏనుగు శ్రీనివాసరెడ్డి, మరియు అదే గ్రామానికి చెందిన తోట మల్లమ్మ వీరు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యాలతో మరణించడంతో వారి నివాసానికి వెళ్లి మృతుల చిత్రపటానికి నివాళులు అర్పించి, బాధిత కుటుంబాలను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

# ప్రతి నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

దోమ ఎస్ ఐ విశ్వజన్ గారు




**దోమ, మార్చి 26 (అక్షర వెలుగు):** తెలంగాణ రాష్ట్ర ప్రకటించిన పోలీస్ డిపార్ట్మెంట్ ఎస్సై కానిస్టేబుల్ నోటిఫికేషన్ కి దోమ మండలానికి సంబంధించిన నిరుద్యోగ అభ్యర్థులు ఫ్రీ కోచింగ్ కోరకు సంబంధిత వివరాలు దోమ పోలీస్ స్టేషన్ లో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవాలని అలాగే దరఖాస్తు చేసుకున్న వారికి మార్నింగ్ టైం లో రన్నింగ్ కొన్ని క్రీడ కార్యక్రమాలు కూడా చేయిస్తాము అని ఎస్ఐ విశ్వాజన్ తెలిపారు.

## పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ ఆదేశాల మేరకు మెకానైజింగ్ దోభీ ఘాట్స్ ఏర్పాటు

గోదాంగడ్డ దోభీ ఘాట్ ను సందర్శించి స్థలం పరిశీలించిన మేయర్ సునిల్ రావు కమీషనర్ ఇస్లావత్

అత్యాధునిక టెక్నాలజీతో కూడిన వాషింగ్ యంత్రాల ఏర్పాటు చేస్తాం

రజకుల్లో శ్రమను తగ్గించి...వృత్తిని ప్రోత్సహిస్తాం.



**కరీంనగర్, మార్చి 26 (అక్షర వెలుగు):** కుల వృత్తుల పై ఆధారపడి జీవించే వారిని ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆలోచనకు అనువుగా నగరంలో మెకానైజింగ్ దోభీఘాట్స్ ఏర్పాటు చస్తున్నట్లు నగర మేయర్ యాదగిరి సునిల్ రావు తెలిపారు. కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా శనివారం రోజు 34 వ డివిజన్ గోదాంగడ్డ రజక సంఘం దోభీ ఘాట్ ను కమీషనర్ సేవా ఇస్లావత్ తో కలిసి మేయర్ సునిల్ రావు సందర్శించారు. స్థానిక కార్పోరేటర్ షాఖీరా అంజూమ్ బర్కత్ అలీ తో కలిసి అత్యాధునిక టెక్నాలజీతో కూడిన మెకనైజింగ్ దోభీ ఘాట్ యంత్రా ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. స్థానికంగా ఉన్న రజక సంఘం నాయకులతో నూతన మెకనైజింగ్ దోబీ ఘాట్ ఏర్పాటు, యంత్రం పనిచేసే తీరు, ఏర్పాటు చేసేందుకు కావల్సిన స్థలం, పొందుపరిచే యంత్రాలు తదితర అంశాల పై సూదీర్ఘంగా చర్చించారు. సిరిసిల్లా జిల్లాలో ఏర్పాటు చేసిన దోభీ ఘాట్ యంత్రాల పనితీరును వీడియో ద్వారా రజక సంఘం నాయకులకు చూపించారు. కోటీన్నరతో దోబీ ఘాట్ ఏర్పాటు చేసేవిధంగా చర్యలు తీస్కోని త్వరలో పనులు ప్రారంబిస్తామని సంఘం నాయకులకు తెలిపారు. ఈ సంధర్బంగా మేయర్ సునిల్ రావు మాట్లాడుతూ... మంత్రి పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ ఆదేశాలు, ప్రభుత్వ ఆలోచన ప్రకారం నగరంలో ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ మెకనైజింగ్ ధోభీ ఘాట్స్ ఏర్పాటు చేసేందుకు నగరపాలక సంస్థ చర్యలు తీస్కుంటుందన్నారు. నగరంలో అత్యాధునీక టెక్నాలజీ కలిగిన ధోభీ ఘాట్లను 4 నుండి 5 చోట్ల ఏర్పాటు చేయాలని మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కుమార్ నిర్ణయించారన్నారు. వారి నిరణయం మేరకు నిన్న అల్గూనూర్ మానేరు వాగు వద్ద ఉన్న దోభీ ఘాట్ ను స్థానిక ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కమీషనర్ సేవా ఇస్లావత్ స్థల పరిశీలన చేశారని తెలిపారు. ఈ రోజు 34 వ డివిజన్ మంకమ్మతోట గోదాంగడ్డ పాత దోభీ ఘాట్ ను సందర్శించి... మెకనైజింగ్ దోభీ ఘాట్ కు కావల్సిన స్థలంను పరిశీలించామన్నారు. స్థానిక రజక సంఘం పెద్దలతో చర్చించి... ఘాట్ ఏర్పాటు చేసే స్థలాన్ని కూడ గుర్తించామని తెలిపారు. గోదాంగడ్డ దోబీ ఘాట్ లో దాదాపు కోటీన్నర నిధులతో అన్ని రకాల వసతి సౌకర్యాలతో కూడిన అత్యాధునిక టెక్నాలజీ దోభీ ఘాట్ యంత్రంను ఏర్పాటు చేస్తామన్నారు. నగరంలోని మిగిత చోట్ల కూడ దోభీ ఘాట్ల కోసం స్థలాలను కూడ గుర్తిస్తామని స్పష్టం చేశారు. కుల వృత్తి పై ఆధారపడి జీవించే వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. వారికి కావల్సిన వసతి సౌకర్యాలు టెక్నాలజీతో కూడ యంత్రాలను ఏర్పాటు చేసి శ్రమను తగ్గించి హాయిగా జీవించేలా ప్రభుత్వం చర్యలు తీస్కుంటుందని తెలిపారు. ఇందులో భాగంగానే అత్యాధునిక మైన దోభీ ఘాట్ పనులను త్వరలోనే ప్రారంబించి వేగవంతంగా పూర్తి చేసి అందించేలా చర్యలు తీస్కుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ షఖీరా అంజూమ్ బర్కత్ అలీ, ఈఈ కిష్టప్ప, డీఈ మసూద్ అలీ, రజక సంఘం పెద్దలు స్తానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఈ-కామర్స్ బిజినెస్ అని మోసం




**పెద్దపల్లి, మార్చి-26(అక్షర వెలుగు):** ఎన్టీపీసీ లో ఈ కామర్స్ బిజినెస్ పేరుతో తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందవచ్చని మోసం చేసిన అమిత్ కుమార్ అనే వ్యక్తిని నోయిడాలో ఎన్టీపీసీ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నోయిడా కు చెందిన అమిత్ కుమార్ గతంలో ఎన్టిటిసి లోని ప్రైవేటు సంస్థలో పని చేసే వాడిని... తోటి కార్మికులకు ఈజీ మనీ పై ఆశ చూపించి కోట్ల రూపాయలు ఖాతాలో వేసుకున్నాడని గోదావరిఖని ఏసీపీ గిరి ప్రసాద్ పేర్కొన్నారు. అసలుకు పది శాతం వడ్డీ కలిపి ఇస్తున్నట్లు కలరింగ్ ఇవ్వడంతో నమ్మిన తోటి కార్మికులు మరి కొందరితో లక్షల రూపాయలు అతని ఖాతాలో వేసి మోసపోయానట్లు ఆయన తెలిపారు. చైన్ లింక్ బిజినెస్ తరహాలో వందల మంది దగ్గర కోట్ల రూపాయలు కొల్లగొట్టినట్లు ఏసిపి చెప్పారు. ఆరు రాష్ట్రాల్లో ప్రైవేట్ కంపెనీలను స్థాపించి ఘరానా మోసానికి పాల్పడ్డారన్నారు. మోసపోయిన బాధితులు పోలీసులను ఆశ్రయించగా అమిత్ కుమార్ ను ఉత్తర్ ప్రదేశ్ లోని నోయిడాలో అరెస్టు చేయగా మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు ఆయన వివరించారు. నిందితుని నుండి 2సెల్ ఫోన్లు, హార్డ్ డిస్క్ తో పాటు ల్యాప్ టాప్ స్వాధీనం చేసుకున్నామన్నారు. అమాయకులను టార్గెట్ గా చేసుకొని వైట్ కాలర్ నేరగాళు మోసాలకు పాల్పడుతుంటారని... ప్రజలు అత్యాశకు పోయి డబ్బులు నష్ట పోవద్దని ఆయన సూచించారు.

## ఖాదీ కార్మికులకు చేయూతను అందించాలి

వావిలాల ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్ఠాన్ సందర్శించిన కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్



**కరీంనగర్, మార్చి 26 (అక్షర వెలుగు):** ఖాదీ వస్త్రాలను కొనుగోలు చేయాలని తద్వారా ఖాది కార్మికులకు చేయూతనందించడం సాధ్యపడుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్ అన్నారు. శనివారం జమ్మికుంట మండలం వావిలాల ఖాదీ గ్రామోద్యోగ ప్రతిస్టాన్ ను ఆయన సందర్శించారు.సుమారు తొమ్మిది ఎకరాలలో ఉన్న ఖాదీ గ్రామోద్యోగ్ లోని రాట్నాలను, మగ్గాలను, చెరకలను, సాంచాలను పరిశీలించారు. ఖాదీ వస్త్రాలయములోని వస్త్రాలను పరిశీలించారు. ఖాది వస్త్ర విశిష్టతలను అక్కడి సూపరిండెంట్ శ్రీనివాసులును అడిగి తెలుసుకున్నారు. కార్మికులు చేస్తున్న పనుల వివరాలను, వారికి వచ్చే వేతనాల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఖాదీ గ్రామ ఉద్యోగ్ ప్రతిష్ఠాన్ దుకాణం లో రెడీమేడ్ ఖాదీ షర్టులను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు,జమ్మికుంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి కల్పన, జమ్మికుంట డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి.

**భద్రాద్రికొత్తగూడెం, మర్చి 26(అక్షర వెలుగు):** సారపాక గ్రామపంచాయతీ కార్మికులను ఉద్దేశించి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతి ఘటీదాం నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం బరితెగించి పరిపాలన చేస్తున్నది మాటల్లో జాతీయత, దేశభక్తి గురించి కబుర్లు చెబుతూ ఆచరణలో దేశ విదేశ కర విధానాలను అమలు చేస్తున్నది. జాతీయ సహజ వనరులు ప్రభుత్వ రంగం సంస్థలను కారుచౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తున్నది గత రెండేళ్లుగా కొవిడ్ సంక్షోభంలో కార్మికులు సామాన్య ప్రజలు బతుకులు అతలాకుతలమైన వారిని ఆదుకునే అందుకు సిద్ధపడక అమానుషంగా వ్యవహరించింది. డీజిల్ పెట్రోల్ వంటగ్యాస్ ఇతర నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచి పార్లమెంటులో తనకున్న మందబలంతో కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను నిరంకుశంగా ఆమోదించుకున్న ప్రభుత్వం విధానాలను వ్యతిరేకిస్తూ జరుగుతున్న కార్మిక ప్రజా ఉద్యమాలపై ఉక్కుపాదం మోపింది రాజ్యాంగం పౌరులకున్న ప్రాథమిక హక్కులు కు సైతం పాతరేస్తున్నది. ఉపాధి నిరుద్యోగం అధిక ధరలు ఆకలి అసమానతలు ఆరోగ్యం రక్షణ లాంటి ప్రాథమిక సమస్యలను పట్టించుకోకపోతే ఈ సమస్యలు మరింత తీవ్రరూపం తాల్చి ఆర్థిక విధానాలను ఘోరంగా అమలు చేస్తున్నది ఇటీవల పార్లమెంట్లో పెట్టిన కేంద్ర బడ్జెట్లో కూడా సామాజిక సంక్షేమానికి కోతలు పెట్టింది. సామాన్యులపై వారాలు సంపన్నులకు వరాలు ఇచ్చి తన పెట్టుబడిదారీ వర్గం స్వభావాన్ని బహిర్గతం చేసుకున్నది ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక దేశ విధ్వంసకర విధా.నాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు మరియు ఉద్యోగ సంఘాలు జాతీయ ఫెడరేషన్లు దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో యాకోబు సురేష్ బత్తుల నాగేశ్వరరావు పురెల్ల దమయంతి కేసు పాక రోశమ్మ యాకోబు జాంన్ మి నాగమణి లక్ష్మి రాధా తదితరులు పాల్గొన్నారు

# మందపూర్ రోడ్డు దినస్థితి

రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలి: మసన్నగారి నాగరాజు



**ఆందోల్, మార్చి26(అక్షర వెలుగు):** మెదక్ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతంలో భాగంగా ఆందోల్ నియోజకవర్గం అల్లదుర్గ్ మండలం మందపూర్ గ్రామాన్ని పర్యటించి పరిశీలించారు మెదక్ జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షుడు మసన్నగారి నాగరాజు. చలపల్లి కళ్ళ భూమయ్య. మందపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు ధ్వంసమై, కంకర రాళ్లు తెలి గుంతలు గుంతలుగా మారింది అని గ్రామ ప్రజలు, మోటారు వాహనాలు ప్రయాణం చేస్తున్న క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, గ్రామ ప్రజలు అవస్థలు పడుతున్నారని, భయాందోళనకు గురౌతున్నారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో గ్రామాలను అభివృదిలో తీర్చిదిద్దుతామని నిత్యం అబద్దాలు చెప్పే ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల దుస్థితి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. బంగారు తెలంగాణ చేస్తాన్నన కేసీఆర్ మందు దుకాణాలు తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడిగా అనుమతులిస్తున్నారు ఇదేనా బంగారు తెలంగాణ అంటే అంటూ ధ్వజమెత్తారు. ఈ రాష్ట్రంలో నిరుద్యోగత, పేదరికం, క్రైమ్ పెరిగిపోతుంది, ఉద్యోగాలు ఉపాధి లేక యువతి యువకుల మానసిక స్థితి దిగజారిపోవుతుంది, ఆత్మస్థైర్యం లేకుండాపోతుంది, బానిసలుగ చేస్తున్నావు కేసీఆర్. నిండు అసంబ్లీ సాక్షిగా మీ మాటల గారడికి కాలం చెల్లింది, రాబోయేది బహుజన రాజ్యమే. ఎప్పటికపుడు మీ లోపాలను మోసాలను బహుజన్ సమాజ్ పార్టీ ఎండగడుతూనే ఉంటది. ప్రజలకు అండగా నిలుస్తుంది బహుజన్ సమాజ్ పార్టీ ఈ తెలంగాణ ప్రజల గొంతుకై ప్రశ్నిస్తుంది అన్నారు బీఎస్పీ అధ్యక్షుడు మసన్నగారి నాగరాజు. ఈ మందపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డును వెంటనే నాణ్యతతో కూడిన మరమ్మతులు చేయాలని స్థానిక ఎమ్మెల్యేని కోరుతున్నాను. తెలంగాణ రాష్టంలో బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతిఒక్కరికి ఉపాధి కల్పిస్తాం, త్రిబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కటిస్తాం, బారి ఎత్తున ఉద్యోగలు కల్పిస్తాం, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే బర్తిచేస్తాం, బిసిలకు ఏ పార్టీ ఇవ్వనటువంటి అసెంబ్లీ సీట్లు బిసిలకు బహుజన్ సమాజ్ పార్టీ ఇచ్చి అసంబ్లీకి పంపిస్తాం అన్నారు.

## మునుగోడులో కామ్రేడ్ ధర్మభిక్షం వర్ధంతి కార్యక్రమం

పాల్గొన్న జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం



**మునుగోడు,మార్చి 26 (అక్షర వెలుగు):** భూమికోసం భక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం భూస్వామ్య దొరల గడీలు రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు అని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. శనివారం ధర్మభిక్షం 11 వ వర్ధంతి సందర్భంగా మునుగోడు బస్టాండ్ ఆవరణలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు అనంతరం ధర్మభిక్షం నీతి నిజాయితీతో నిబద్ధత కలిగిన కమ్యూనిస్టుగా కడవరకు పార్టీలో కొనసాగిన నాయకుడని నల్లగొండ పార్లమెంట్ సభ్యుడిగా పలు పర్యాయాలు సూర్యాపేట నకిరేకల్ నల్గొండ శాసనసభ్యునిగా ప్రజలకు ఎనలేని సేవ చేశారని అన్నారు వృత్తి సంఘాలు ఐక్యంగా ఉండాలని ముఖ్యంగా గీత కార్మికుల అభివృద్ధి కోసం ఆ సభలో తన వాణిని వినిపించిన ప్రజా నాయకుడు ధర్మం పక్షం అన్నారు నేటి కమ్యూనిస్టులు ఆయన స్ఫూర్తితో తో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సురిగి చలపతి, సహాయ కార్యదర్శి చాపల శ్రీను, బీసీ సంఘం నాయకులు కైలాస్, దుబ్బ వెంకన్న, కురుమూర్తి ముత్తయ్య, బండారి శంకర్, టి శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం



**కరీంనగర్, మార్చి 26 (అక్షర వెలుగు):** కరీంనగర్ పట్టణంలోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వాలంటీర్లు వారం రోజుల వేసవి శిబిరాన్ని రామడుగు మండలం వెలిచాల గ్రామంలో శుక్రవారం ప్రారంభించారు. శిబిరంలో భాగంగా రెండో రోజైన శనివారం పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం, ప్లాస్టిక్ పదార్థాలను తొలగించి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో గ్రామ సర్పంచ్ వీర్ల సరోజనాదేవి తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం సెషన్‌లో ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఎస్ మనోహరా చారి వ్యక్తిత్వ వికాసంలో ఎన్ఎస్ఎస్ క్యాంపుల పాత్ర గురించి వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ కె రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వరప్రసాద్, సురేష్ కుమార్, ఎ నారాయణ, డిడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం పాల్గొన్న ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్



**మునుగోడు, మార్చి 26 (అక్షర వెలుగు):** మునుగోడు మండలం జమస్తాన్ పల్లి గ్రామంలో 19 లక్షల నిధులతో సిసి రోడ్లు పనులు ప్రారంభించడం జరిగింది ఈ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాకూబ్ నాయక్ ఎం పి ఓ సుమలత టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి గ్రామ సర్పంచ్ పద్మ స్వామి గ్రామ శాఖ అధ్యక్షులు ముంత సురేష్ తదితరులు పాల్గొన్నారు

## శుభకార్య మహోత్సవానికి హాజరైన భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ



**ములుగు, మార్చి 26 (అక్షర వెలుగు):** తాడ్వాయి మండల కేంద్రంలోని కాల్వపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆలం శ్రీనివాస్ కొడుకు పుట్టు వెంట్రుకల కార్యక్రమానికి హాజరైన భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షుడు మల్లెల రాంబాబు కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా అంజి రెడ్డి మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగుల్ మీరా బీజేవైఎం మండల అధ్యక్షులు ప్రశాంత్ మంగపేట మండలం అధికార ప్రతినిధి ధూళిపాల విజయ్ కుమార్ బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గొప్ప స్వామి బిజెపి సీనియర్ నాయకులు పాయం నవీన్ తదితరులు పాల్గొన్నారు

